


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

అక్టోబర్ 2017

సంపుటి : 23 **274** సంచిక : 10




## ఆరోహణలోన్నో! అవరోహణలూ అన్నే! ఎదగడం! ఎగయడం! దిగజారడం! తిరిగిలేవడం!

**– జీవితం వైకుంఠపాళీ క్రీడ! ఈ క్రీడా నీడల బారిని పడకుండా జీవితం కొనసాగదు!!**

**ఎనిమిది పదుల జీవితంలో ఎన్నో అలలను ఎదురీదుతూ వచ్చాను!!!**

'ఉన్న ఊరు కాదన్నావు। "ఊరు విడిచి పోతున్నావు। ఏ ఘనకార్యం సాధిస్తావో ఏమౌతావో। ఎవరికెరుకరా। పోరా। పో।' సినిమా పాట వీనులందు కందిరీగలా రొదచేస్తూంది. కస్తూరివా సావరం నుంచీ, జమీందారీ ఊరైన మా స్వంత ఊరు వరిధనంకు వచ్చాను– అక్కణ్ణుంచీ గంగటకుర్తీ అగ్రహారం, గణపవరం, పాలకొల్లు టూరింగు టాకీసులా ప్రయాణం సాగింది. గణపవరంలో ప్రాథమిక విద్య, పాలకొల్లులో మాధ్యమిక విద్య నుంచీ ఉన్నత పాఠశాలా విద్య అభ్యసించాను. ఉపాధ్యాయునిగా 10 మాసాలు పనిచేయడంతో– పదేళ్ళ పాలకొల్లులో రెండవదశాకాలం ముగిసింది. తరిచి చూచుకుంటే–

పుట్టిన ఊరు నందు పెరగలేదు. పెరిగిన ఊరునందు చదువలేదు। చదివిన ఊరునందు ఉండలేదు। చదువుకుంటూనే పత్రికా వ్యాసంగంలో ప్రవేశించాను.

పత్రికా వ్యాపారం, సరసనే

పత్రికారచనం।

పత్రికారచనం సరసనే గ్రంధరచనం।

వీటన్నిటికీ మరో పది సంవత్సరాల కాలం పట్టింది. మూడవ రశాబ్ద ప్రారంభం 21వ సంవత్సరం.

21వ సంవత్సర వయసులోనే మద్రాసునందు అడుగుపెట్టాను. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి ప్రజాపత్రిక, వావిళ్ళవారి త్రిలిఙ్గ కాళిదాసుగారి ఆనందవాణి, ఖాసా సుబ్బారావుగారి తెలుగు స్వతంత్ర పత్రికల్లో ఉపసంపాదకునిగా పనిచేసాను. డా॥డి. అప్పారావుగారి పాపాయి సూర్యప్రభ పత్రికల సంపాదక బాధ్యత వహించాను. ఆంధ్రపత్రికలో ప్రూపుఎగ్జామినర్‌గానూ పనిచేసాను.

సినిమా నటులతో అనుబంధము పెంచుకున్ననూ పత్రికా సంపాదకత్వాన్ని మాత్రం విడువలేదు.

'మధురవాణి' పత్రికను 1954 సం॥ములో పునః ప్రారంభం చేసాను. చాలా కాలం నడిపాను. ఆ పత్రిక సరసనే బాలరాజ్యం పత్రికను నడిపాను. 'బాల' పత్రికా సంపాదకులు న్యాపతి రాఘవరావు, కామేశ్వరి దంపతుల ప్రోత్సాహంతో బాలానందం కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాను. వారు హైదరాబాదు వెళ్ళిన తరువాత ఆకాశవాణిలో బాలల కార్యక్రమం నిర్వహించాను. అందుకు తగ్గ సాహిత్యం నేనే కూర్చుకున్నాను. ఎంతోమంది ఔత్సాహ బాలబాలికలకు ఆ కార్యక్రమాలకు ప్రోత్సహిం చాను. ఒకేసారి మధురవాణి, మధురిమ, బాలరాజ్యం పత్రికలను నిర్వహించాను. ఆ ఉత్సాహంతోనే సినీ రమ ఫోటో ఆఫ్ సెట్ పత్రికను నడిపాను. ఏ పత్రికను ప్రారంభించినా నా బాణీలోనే తక్క, ఒకరి బాణీలనుకరించలేదు. కానీ పెద్ద పెద్ద సంస్థలు నా బాణీని అనుసరించడంలో కొంత వొత్తిడికి లోనయ్యాను. నా పత్రికలను అచ్చువేయడంలో ధనికొండ హనుమంతరావు, బి.వి.నరసింహారావు సహకరించారు.


మధ్యలో ఒక మారు బెంగుళూరు ప్రజామత వారపత్రిక సహసంపాదకునిగా వెళ్ళినా, తిరిగి ఆరునెలలకే మద్రాసు వచ్చాను. ఎన్టీరామారావు, త్రివిక్రమరావు, డి.వి.యస్.రాజు 'శోభ' పత్రికా సంపాదకుడు సుబ్బారాయుడు, పుండరీకాక్షయ్య ప్రభృతులు నన్నెంతగానో ప్రోత్సహించారు.

పత్రికా రచనపై నాకున్న మమత, మమకారం, నవలా రచనపై కూడా దృష్టిని సారింపచేసింది.

నేను రచించిన 'కుంతల' నవల ఎనలేని కీర్తి ప్రతిష్టలను కూర్చింది. 'హిందూ' దిన పత్రికలో ఆ నవలపై వ్రాసిన సమీక్షను చూచి స్వామి వేంకటేశ్వరానంద ఓ విజయదశమినాడు 'విద్యావిశారద' బిరుద ప్రదానం చేసారు. ఎప్పుడూ నాకు వెన్నంటి ఉండే ప్రఖ్యాత హాస్యనటుడు రాజ్‌బాబు ఓ పెద్ద సత్కార సభను ఏర్పాటు చేయడమే గాకుండా ఓ ప్రత్యేక అభినందన సంచికను ఆవిష్కరింపచేసాడు. ఆ సభకు బషీర్ బాబా, సాహితీవేత్త, మద్రాసు హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి పి.వి.రాజ మన్నార్, అవార్డు ప్రదానం చేసిన స్వామి వేంకటేశ్వరానంద, సుప్రసిద్ధ సినిమా నాయకనటులైన నాగయ్య, ఎన్టీరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, శోభన్‌బాబు, కృష్ణ ప్రభృతులు, సినిమా రంగ నాయకీమణులే గాకుండా, పాలకొల్లు, భీమవరం నుంచీ ఎందరో అభిమానులు, పురపాలక సంఘ అధ్యక్షులూ బంధుజనం విచ్చేసారు. భీమవరం మున్సిపల్ వైస్ చైర్మన్ నా ముఖ ప్రతిమగల వెండిషీల్డును తయారుచేయించి బహూకరించారు.

రాజ్‌బాబు షడ్రసోపేత్తమైన విందు నివ్వడమే గాకుండా, సావనీర్ రూపేణా వచ్చిన ప్రకటనల ద్రవ్యాన్ని 'పర్సు'గా బహూకరించడంతో రామరాజ్ ప్రింటర్స్ అనే ముద్రణాశాలను ప్రారంభించాను. పత్రికలను వృద్ధిచేసాను. సినిమా నిర్మాణం చేసాను. ఎన్ని చేసినా పత్రికారచనను విడువలేదు. ఇంత విశాల కృషి వెనుక నా శ్రీమతి సత్యవతి ప్రోత్సాహం ఉన్నది. భౌతికంగా ఆమె లేకపోయినా ఆమె అదృశ్యశక్తి మమ్మల్నందర్నీ నడిపిస్తూన్నది.


మా పెద్దబ్బాయి వేంకటేశ్వరరావు రామారాజ్ ప్రింటర్స్‌తో బాటు గోటేటి గ్రాఫిక్స్‌ను ఎంతో అభివృద్ధి చేసాడు. ఆఫ్‌సెట్ ముద్రణ కూడా జరుగుతూంది.



బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# బ్రహ్మతేజ స్వరూపులు
# శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి

## - పండితుడూ, పరమ భాగవతోత్తముడూ!
## భక్తజన ప్రియుడూ, సకల జన శ్రేయఃకాముడు!
## పూర్వాశ్రమంలో గురువరేణ్యుడు ప్రసాదరాయ కులపతి!

ఆయన సన్యాసాశ్రమ స్వీకారం చేయకముందు నుంచే సకల జన శ్రేయోమూర్తిగా పేరుపొందారు. ఇతఃపూర్వం ఆయన్ను పిరాట్ల వేంకటేశ్వర్లుగారేర్పాటు చేసిన సాహితీ దర్బారులో దూరంగా ఉండి చూసాను.

ఒకసారి నేను గుంటూరులోని విశ్వయోగి విశ్వంజీ గారిని చూడడానికి వెళ్ళాను. స్వామిజీ అక్కడున్న అడ్వకేటు రామారావుగారిని పిలిచి– గోటేటిని తీసుకుని ప్రసాదరాయ కులపతిగారింటికి వెళ్ళమన్నారు.

ఆయన తీసుకుని వెళ్ళారు. ఎందుకు తీసుకుని వెళ్ళినదీ తెలియలేదు. తూరుపు సింధూర ఛాయలోనున్న ముఖబింబపు బొట్టు. ఆకాశం నుంచీ తేజోమయంగా ఓ నక్షత్రం వచ్చి ఆయన పాదాల ముందు ప్రణమిల్లిన వైనం కనిపించినా– నాకెందుకో ఆశ్చర్యం కలిగించలేదుగానీ, అప్రయత్నంగా హృదయంలోంచి ఓ కృతజ్ఞతా భావం మోకరిల్లింది. నా ముంజేతులు రెండూ అప్రయత్నంగా జోడింపబడ్డాయ్. చిరునవ్వే ఆశీస్సుగా నాపై ఓ కాంతి రేఖ ప్రసరించింది. హృదయమంతా స్పందించింది.

ఆయన్ను దర్శించిన తరువాత రామారావుగారు నన్నో ఆలయానికి తీసుకుని వెళ్ళారు. ఆలయంలో పూజ చేయించారు. ఇదంతా ఎందుకు చేయించారో, ఎందుకు రామారావుగారిని అనుసరించి వెళ్ళానో నాకు తెలియలేదు.

అటు తరువాత ప్రతీ సంవత్సరమూ మార్చి 5 వ తేదీ విశ్వయోగి పుట్టిన రోజుకు గుంటూరు వెడుతూండేవాణ్ణి. సాయంత్రం జరిగే స్వామీజీ పుట్టినరోజు సభకు కులపతిగారు సభాధ్యక్షులుగా వచ్చేవారు. నేను వెళ్ళి నమస్కరించడం, ఆయన పున్నమీ రేరేడులా నవ్వుతూ నన్ను ఆశీర్వదించడం జరుగుతూండేది. అటు తరువాత అమెరికాలోని నగరాల్లో జరిగే తానా మహాసభలకు వారు రావడం, నేను వారిని దర్శించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఒకటి రెండు పర్యాయములు వారి గది ప్రక్కనే నాకు వసతి లభించడం జరుగుతూ వచ్చింది.

కులపతిగారు సన్యసించిన తరువాత న్యూజెర్సీలో వారి భాగవత ప్రవచనం జరిగింది. ఆ సందర్భంలోనే నేను అమెరికా న్యూజెర్సీలో ఉన్న అబ్బాయి సాయిప్రసాద్ ఇంటికి భిక్షకు ఆహ్వానించడం, వారు అభ్యంతరం చెప్పకుండా వచ్చి, భిక్షానన్తరం కొంతసేపు విశ్రమించి వెళ్ళడంతో సిద్ధేశ్వరానంద భారతీ స్వామి వారి హృదయంలో మా కుటుంబాలకు స్థానం లభించడం జరుగుతూ వచ్చింది. అక్కడ వారు చేసిన భాగవతపర్వ ప్రవచనాలను చూచి, మద్రాసులో కూడా మూడురోజులు స్వామి వారి ప్రవచనాలను జరిపించడం, అమ్మవారి అనుగ్రహ హృదయమే కారణమను కుంటున్నాను. లలిత హృదయం కల కాళికాదేవి అందరూ చూస్తుండగా దివి నుంచి భువికి దిగివచ్చి– వారింటి ప్రార్థనా గదిలో కొలువుండడం ఒక విశేషం కాగా, త్రిదేవీ స్వరూపమైన సిద్ధేశ్వరీదేవి అక్కడ కొలువుండడం, మౌనస్వామి అనుగ్రహంతో సిద్ధేశ్వరా పీఠాధిపత్యం వహించడం ఒక అపూర్వ విశేషం కాగా, వారి పీఠాధిపత్యంలో ఉన్న కాలంలో కుర్తాళం పీఠ శత జయంత్యుత్సవాలు ఘనంగా జరగడం సిద్ధేశ్వరానంద సంకల్ప విశేషం.

తమిళనాడులో ఉన్న తెలుగుపీఠం సిద్ధేశ్వరీ పీఠమే. పీఠ స్థాపకులు మౌనస్వామి నుంచీ వచ్చిన పీఠాధిపతులందరూ తెలుగు వారే! అందరూ తెలుగు బ్రాహ్మణ నియోగులే! ఈ పీఠ దేవతలతో బాటు యిక్కడ సాయిబాబా విగ్రహం ఉండడం విశేషం.

కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో టి.టి.డి. వారిచే చక్కటి వసతిగదులు గల యాత్రా భవనాన్ని త్రివిక్రమ రామానంద భారతీస్వాములు నిర్మించడం జరిగింది. ఈ పీఠ రజితోత్సవాలకు ముఖ్య అతిధిగా పుష్పగారి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహ భారతీస్వామివారు ప్రారంభించడం, వారితో నేనూ, నా ధర్మపత్ని సౌ॥సత్యవతి, మూడవ కుమారుడు సాయి ప్రసాద్ వెళ్ళడం, రజితోత్సవాలను దర్శించడం మాకు కలిగిన మహదృష్టం. ఆ సమయంలో ఆ పీఠాధీశులు శ్రీశ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వామివారు కొన్ని రోజులు ఉండమనీ, ఆశ్రమ గోక్షీరాలను ఆస్వాదిస్తూ, ఆరోగ్యం పెంపు చేసుకోమని చెప్పిన మాటలు యిప్పటికీ నా చెవుల్లో ప్రతి ధ్వనిస్తూనే ఉన్నాయ్.

దక్షిణ భారతంలో తిరుచెందూరు, కన్యాకుమారీ, తిరువనంతపురంలోని అనంత పద్మనాభస్వామి క్షేత్రాలకు సమదూరంలో ఉన్న కుర్తాళంలోని సిద్ధేశ్వర పీఠం తెలుగు పీఠాధిపతుల క్షేత్రం కావడం మహద్విశేషం. ఊరిలో పెద్ద జలపాతం ఊరి శివార్లలో పంచ జత ధారాపాతం ఉండడం మరొక విశేషం. ఉన్నతమైన ఈ జలపాత ధారల్లోని శిరఃస్నానం ఆ పాదమస్తక శరీరానికి ఆనందం కూర్చడమే గాకుండా, ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది. ఎంత చిక్కటి ఆముదం లాంటి నూనెను వొంటికి రాసుకున్నప్పటికినీ, క్షణంలో నూనె జిడ్డుపోతుంది. ఇన్ని ఔషధ సిద్ధుల జలంతో ఆరోగ్యం కూర్చే క్షేత్రంలో మౌనస్వామి సిద్ధేశ్వరీ దేవితో బాటు, సాయిబాబాను కూడా ప్రతిష్టించారు.

ఈ సిద్ధాశ్రమంలో సకల వసతులగల గదుల సముదాయం ఉన్నది.వచ్చిన వారందరికీ వసతి భోజనము ఉపాహారములన్నీ ఉచితమే! మంత్రశక్తిగల పీఠాధీశులే ఈ క్షేత్రపీఠాధిపతులు.

మంత్రశాస్త్రవేత్త, వేద విజ్ఞాన విశారద, భక్తుల కొంగుబంగారమైన ప్రేమా మృతమూర్తి శ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతస్వామి ఆధ్వర్యంలో శతవసంతోత్సవాలు జరిగాయ్. భక్తులీ కరుణామూర్తి ఆశీస్సులందుకుని తరించారు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ నమః! ●

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*



## నిప్పుకు చెదబట్టునా దామోదర సంజీవ(య్యా) రాయా!

**ఎన్ని ఉన్నత పదవులు మిమ్మల్ని వరించాయి. ఎంతగా ప్రజాభిమానం సంపాదించారు. చివరకు టంగుటూరి ప్రకాశం పంతులు వలె, ఏఁవీ వెనకేసుకు పోలేదు. సరికదా, చివరి జీవితం పూరింట్లోనే గడిపిన మహాత్ముడెవరైనా ఉన్నారని ప్రశ్నించుకుంటే మీరే నన్న సమాధానం వస్తుంది. మీరు తెలుగు వారు కావడం మా అదృష్టం. ఎన్నో పదవులు అధిష్టించి, ఏఁవీ వెనకేసుకోక పోవడం దురదృష్టం.**

# నిలువెత్తు నిజాయితీగా బ్రతికినవాడు నిజాయితీకి నిలువెత్తు రూపుడు దామోదరం సంజీవయ్య

దామోదరం సంజీవయ్య దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అతి పిన్న 39 ఏళ్ల వయసులో సీఎం అయ్యారనీ ఎంతమందెరుగుదురు. అట్టడుగు వర్గానికి చెందిన సంజీవయ్య- జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీల ఆశీస్సులతో రాజకీయంగా ఎదిగి అఖిలభారత కాంగ్రెస్ పార్టీకి రెండుసార్లు అధ్యక్షుడిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

**రాజకీయ ప్రస్థానం**

1950, 60 దశకాల్లో రాష్ట్రానికి సంజీవయ్య అందించిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి. వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన ఆయన పేదరికంతోనే సావాసం చేశారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఉన్నతస్థాయికి ఎదిగారు. కేవలం తన శక్తి సామర్థ్యాలే పెట్టుబడులుగా వినమ్రతా విద్వత్తులతో, వాక్చాతుర్యంతో పండిత పామరులను రంజింపజేసిన ఘనత ఆయన సొంతం. 1950లో ప్రొవెన్షియల్ పార్లమెంట్ సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ఆరంభించి, 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎమ్మిగనూరు- పత్తికొండ ద్వంద్వ నియోజకవర్గం నుంచి మద్రాసు అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఎన్నికై రాజాజీ మంత్రివర్గంలో పురపాలక, సహకార శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

1953లో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం అవతరించిన తరువాత ప్రకాశం పంతులు మంత్రివర్గంలో ఆరోగ్యం, హరిజనోద్ధరణ, పునరావాస శాఖల మంత్రి పదవికే వన్నె తెచ్చారు. అప్పటి రాష్ట్ర రాజధానిగా కర్నూలు ఏర్పాటవడం వెనక సంజీవయ్య పాత్ర ఎంతో ఉంది. ఎన్నికల్లో ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా) నియోజక వర్గం నుంచి గెలిచి, బెజవాడ గోపాలరెడ్డి ప్రభుత్వంలో రవాణా, వాణిజ్యశాఖల మంత్రి పదవి చేపట్టారు.

1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత నీలం సంజీవరెడ్డి ప్రభుత్వంలో కార్మిక, పురపాలక శాఖల మంత్రిగా సేవలందించి ముఖ్యమంత్రి మన్ననలను అందుకున్నారు. 1960 జనవరి 10న ఆయన ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుమారు 27 నెలలపాటు ప్రజారంజకమైన పాలన అందించారు. 1962 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించి గెలిపించారు. దాంతో రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం వచ్చినా కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు పోటీ నుంచి తప్పుకుని నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కావడానికి దోహదపడ్డారు. దూరంగా ఉన్నారు. 1962 జూన్‌లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆయన్ని వరించింది. రెండేళ్ల తరువాత నెహ్రూ మంత్రివర్గంలో కార్మికశాఖ మంత్రిగా పనిచేసారు. లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గంలో కూడా కార్మికశాఖను నిర్వహించి బోనస్ బిల్లు ప్రవేశపెట్టి లక్షలాది కార్మికులకు ప్రయోజనం చేకూర్చారు. 1967లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు పార్లమెంటరీ స్థానానికి పోటీచేసి ఓడిపోవడంతో సంజీవయ్య రాజకీయ ప్రస్థానం కొన్నాళ్లు ప్రశ్నార్థకంగా మారింది.

1968-69 మధ్యకాలంలో క్లిష్టమైన రాజకీయ పరిణామాల మధ్య ఇందిరాగాంధీకి బాసటగా నిలబడి నెహ్రూ కుటుంబం పట్ల తన విధేయతను చాటుకున్నారు. ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్(ఐ) 1970, ఫిబ్రవరి 18న అధికారంలోకి రావడంతో ఆమె మంత్రి వర్గంలో సంజీవయ్య కీలకమైన పరిశ్రమల శాఖను నిర్వహించారు. చివరిగా రెండోసారి 1971లో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1972 మే 7న అనారోగ్యంతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ అధికార నివాసంలో తుదిశ్వాస విడిచారు. అలా రాష్ట్ర, దేశ రాజకీయాల్లో సంజీవయ్య శకం ముగిసింది.

**సాహిత్యాభిలాషి**

సంజీవయ్య... రాజకీయ నాయకుల మధ్య కంటే సాహితీవేత్తల సమక్షంలోనే ఎక్కువ సమయం గడపడానికి ఇష్టపడేవారు. ఆయన గాత్రం ఎంతో వినసొంపుగా ఉండేది. చందోబద్ధంగా పద్యాలు ఉటంకిస్తూ ఉత్తేజంగా ప్రసంగించేవారు. ఆయన గొప్ప వక్త. ఓ ప్రముఖ పత్రికా విలేకరి (ప్రవీణ్) ఒకసారి సంజీవయ్యని ఇంటర్వ్యూ చేస్తూ... 'ఇంత మధురమైన కంఠస్వరమూ తెలుగుపై పట్టూ మీకెలా వచ్చాయ'ని అడిగితే 'తీయనైన తుంగభద్రానది నీరు, రాచర్ల రాఘవాచార్యులు (స్కూలు మాస్టారు) గారి శిష్యరికం... రెండే కారణాల'ని చెప్పారట.

సంజీవయ్య హయాంలోనే మొట్టమొదటి అఖిల భారత తెలుగు మహాసభలు 1960 మే 6న హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. తెలుగు భాషపై మక్కువతో కొన్ని ఆంగ్లపదాలను ఆయన తెలుగులోకి తర్జుమా చేసేవారు. అప్పటి రెవెన్యూ బోర్డు ప్రథమ సభ్యుడైన ఉన్నితన్ (ఐ.సి.ఎస్. అధికారి)ని 'పొదుపు ఉద్యమ ఉన్నతాధికారి ఉన్నితన్ గారు' అని సంబోధించేవారట. బోర్డు సభ్యుడిగా చిన్న మొత్తాల పొదుపు సబ్జెక్టును ఉన్నితన్ ఆ రోజుల్లో పర్యవేక్షించేవారు. అలాగే, రష్యన్ వ్యోమగామి యూరీ గగారిన్‌ను ఉటంకిస్తూ... 'గగన విహారి గగారిన్' అనేవారట సంజీవయ్య.


**నిజాయితీకి నిలువుటద్దం సంజీవయ్య**

సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయనంటే గిట్టనివారు అప్పటి ప్రధాని నెహ్రూకి అనేక ఫిర్యాదులు చేశారు. ఆ ఆరోపణల్లో నిజానిజాలను తేల్చేందుకు అప్పటి హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పర్మార్‌ను నెహ్రూ మన రాష్ట్రానికి పంపించగా ఆయన హైదరాబాద్ నుంచి కర్నూలు చేరుకుని సంజీవయ్య స్వగ్రామమైన పెదపాడును సందర్శించారు. ఆయనతో పాటు ప్రస్తుత శాసనమండలి ఛైర్మన్ చక్రపాణి కూడా వెళ్లారు. వారు ప్రయాణిస్తున్న కారు ఓ పూరింటి ముందు ఆగింది. దానిని చూసి 'ఇక్కడెందుకు ఆపారు. మనం వెళ్లాల్సింది సంజీవయ్య ఇంటికి కదా' అని పర్మార్ అడిగారట. అప్పుడు చక్రపాణి 'ఇదే సంజీవయ్య ఇల్లు' అని చెప్పడంతో పర్మార్ ఆశ్చర్యపోయారు. ఇంట్లోకి వెళ్లి చూస్తే... వృద్ధురాలైన

# ఇ.ఎస్.రెడ్డిగారికి ఎంతో ఋణపడి ఉన్నాం

## -ఆయన ప్రోత్సాహంతోనే 'ప్రముఖాంధ్ర' ప్రారంభసంచిక వెలువడింది!!-

ప్రపంచ తెలుగు సమాఖ్య తొలి మహాసభలకు ఇ.ఎస్.రెడ్డిగారు నిర్విరామంగా పనిచేసారు. ఆ సమయంలోనే 'ప్రముఖాంధ్ర' ప్రారంభించాలనెడి తలంపుకు కారకుడైన యు. విశ్వేశ్వరరావు అనారోగ్యంతో ఉన్నారు. సహాయం చేస్తామన్న కొందరు పెద్దలు అందుబాటులో లేరు.



తెలుగుభాషపై మమకారంగల ఇ.ఎస్.రెడ్డిని సంప్రదించాను. ఆయన అప్పుడు ఆపద్ధర్మ కార్యదర్శిగా ఉన్నారు. మహాసభ ముద్రణా పనులన్నీ మాకే యిస్తూ, ఎప్పటి బిల్లుల్ను అప్పుడు చెల్లించేట్టు చేయడమే గాకుండా కె.సి.పి.అధినేత దత్తుగారికి చెప్పి ప్రారంభసంచికకు కె.సి.పి అడ్వర్టయిజ్‌మెంటునూ, చెక్కునూ ఆయనే తీసుకుని వచ్చి యిచ్చారు. ఆనాడు ఇ.ఎస్.రెడ్డి ప్రోత్సహించకపోతే ప్రముఖాంధ్ర ప్రపంచ తెలుగు సమాఖ్య తొలి మహాసభల్లో వెలువడేదికాదు.

నేనెరింగినంతవరకూ ఆయన మాటల మనిషి కాదు, చేతల మనిషి. సహకారం అందించడంలో ముందు ఉంటారు.

అప్పట్నుంచీ ఇప్పటివరకూ ఆయనంటే నాకెంతో గౌరవం. మితభాషీ, మృదుభాషీ, మెత్తనిదనం, మాయా కల్పిత భాషణలూ ఆయన వద్దలేవు. కరుకుదనం ఉన్నట్లు కనిపించినా ఆయనలో కరుణ స్వభావం ఎక్కువ. తొమ్మిది పదుల వయసు దాటినా ఆయన చెన్నపురిలో జరిగే అన్ని సభలకూ వస్తూనే ఉంటారు. ఉదార స్వభావమూ ఆయనిదే! ఉగ్రరూపమూ ఆయనిదే!

ఆజానుబాహుడు, అరవింద దళాయాక్షుడూ అన్న వర్ణక్రమం ఆయనకు మాత్రమే సరిపోతుంది. పలుకరిస్తే పెదవుల మధ్య చిరునవ్వును వెలయిస్తూ మాట్లాడతారు. ఆయన ఏ పదవికీ పాకులాడరు. పదవిని చులకన చేయరు. హుందాతనమూ ఉంది, మాటల్లో పొందిక ఉంది. ఆయన రాని తెలుగు సభకు నిండుతనం ఉండదు. ఆయన రానీ తెలుగు సభా ఉండదు. మొదటి వరుసలో కూర్చోవాలనెడి తాపత్రయమూ ఆయనకుండదు. ఆయన కారులోనే వస్తారు, ఆయన కారులోనే వెడతారు. ఆయన వచ్చినట్లుగానీ, వెళ్లినట్లుగానీ ఏ సరంజామా ఉండదు. దేశభక్తుల కుటుంబంలో పుట్టి, వ్యాపారరంగంలో పెద్దవాడై- వందిమాగదులెవరూ తోడు లేకుండా రావడం, వందితునిగానే వెళ్ళడం ఆయనకే చెల్లింది. ఒకరకంగా చెప్పాలంటే ఆయన విద్యాప్రదాత. ఏ పదవీ కోరని సమాజహితైషి. ఇలాటి తెలుగు పెద్దలు ఉండడం వల్లనే మద్రాసులోని తెలుగుదనం నిత్యకల్యాణం పచ్చతోరణంలా పరిఢ విల్లుతుంది. భగవానుడు ఆయనకు నిండు నూట యిరవై ఏండ్లు వయసునూ యిచ్చి తెలుగు భాషాభివృద్ధికి వారి సేవ లందేట్లు చేయాలని ఏడుకొండలవాణ్ణి ప్రార్థిస్తున్నాను. ●

We Provide your comfortable Stay and Tasty Food Hospitality
Bhimas Deluxe Hotel
(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)
34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

సంజీవయ్య తల్లి సుంకులమ్మ కట్టెలపొయ్యి దగ్గర వంటచేస్తూ కనిపించారు. ఆ దృశ్యం చూసి, పర్మార్ చలించిపోయి తిరుగుప్రయాణమయ్యారు.

మంత్రిగా, ముఖ్యమంత్రిగా, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా దాదాపు మూడు దశాబ్దాలపాటు ఎన్నో పదవులు నిర్వహించిన సంజీవయ్యకు చనిపోయే నాటికి ఉన్నది ఒక పాత ఫియెట్ కారు, రూ 17,000 బ్యాంకు బ్యాలెన్స్ మాత్రమే నంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగకమానదు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకోకూడదన్న నియమానికి కట్టుబడ్డ సంజీవయ్యకు కనీసం సొంత ఇల్లు కూడా లేదంటే ఆయన నిజాయితీని అర్థం చేసుకోవచ్చు. చక్రపాణి, సంజీవయ్యల తల్లులు ఇరుగుపొరుగునే ఉండేవారు. సంజీవయ్య తల్లిని చక్రపాణి పలకరించి... 'మీ అబ్బాయి ముఖ్యమంత్రయ్యాడు' అని చెప్పారు. అప్పుడామె ఎంతో అమాయకంగా 'అయితే, మా వాడి జీతమేమైనా పెరిగిందా' అని అడిగిందట. ఎంతోమంది పెద్దవాళ్ళు వస్తూపోతున్నా, ఎన్ని కార్లు తన కుమారుడి అధికార నివాసం చుట్టూ తిరుగుతున్నా, ఆమెకు తెలిసిన విషయమల్లా జీతం పెరిగిందా లేదా అన్నదే! 'ఎంత హోదా పెరిగితే మాత్రం ప్రయోజనం ఏమిటి నాయనా, కుటుంబం జరుగుబాటు కూడా చూసుకోవాలి కదా' అని తన గోడు వెళ్ళబోసుకునేవారట!

ముఖ్యమంత్రిగా ఓసారి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకి వెళ్లారు సంజీవయ్య. అక్కడో జిల్లా ప్రముఖుడు సంజీవయ్యను రాత్రి భోజనానికి ఆహ్వానించారు. వస్తానని మాటిచ్చారు సంజీవయ్య. ఆ వెంటనే... సంక్షేమ హాస్టల్ నడుపుతున్న సంఘ సేవకుడొకరు సంజీవయ్యను కలిశారు. హాస్టల్లో పిల్లలతో కలసి భోజనం చెయ్యాల్సిందిగా సంజీవయ్యను కోరారు. ఈయనకీ వస్తామని చెప్పారు. అప్పుడు అక్కడే ఉన్న ఆ జిల్లా ప్రముఖుడు 'అదేమిటి... నేను పిలిస్తే వస్తామన్నారు. ఇప్పుడు హాస్టల్లో భోంచేయడానికి అంగీకరించారు..?' అని అడిగితే 'మీరు వండిన పదార్థాలన్నీ హాస్టల్‌కి పంపిస్తే అక్కడే అందరమూ పేద విద్యార్థులతో కలసి భోజనం చెయ్యొచ్చు అన్నారట సంజీవయ్య.

పేదరికంలో పుట్టి... పేదవాడిగానే ఎదిగి... పేదవాడిగానే జీవితం చాలించి విలువలకు పట్టంకట్టిన సంజీవయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడు. భావితరాలకు మార్గదర్శి. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి

ఒక వ్యక్తి కుటుంబం, సమాజం, జాతిజీవనంలో విద్య అన్నది ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కారకమైనది. సరైన విద్యాబుద్ధులు నేర్వగలిగితేనే మెరుగైన నిపుణత కలిగిన మానవవనరులను రూపొందించగలం. పరిశోధన, నవీకరణలను ప్రోత్స హించి, సంబంధిత సామర్థ్యాలను పెంపొందించడంలో జాతికి విద్యే తోడ్పడుతుంది. వ్యక్తిత్వాన్ని, శీలసంపదను, విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవరచడం ద్వారా ఒక వ్యక్తిని విశ్వమానవుడిగా తీర్చగలిగేది విద్య. అందుకు దోహదంగా ఉండే సాధనం విద్యే. విద్య నిగూఢ గుప్తం, విత్తము పురుషాలికిన్ అన్నాడు శతకకర్త. విద్యావ్యవస్థను సంస్కరించడానికి ప్రతి దేశమూ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎప్పటి కప్పుడు విద్యావిధానాన్ని సమీక్షించుకుంటోంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ విషయంలో ఎన్నో ప్రధాన చర్చలు చేపట్టారు. తొలుత మొదలియార్ కమిషన్‌ను, తరువాత కొఠారీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1986లో జాతీయ విద్యావిధానాన్ని రూపొందించారు. 1992లో దాన్ని సవరించారు. అది జరిగి పాతికేళ్లయ్యింది. స్థితి గతులు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా ప్రజల అవసరాలూ మారుతున్నాయి. నాణ్యమైన విద్య, నవీకరణలు, పరిశోధనలలను వారు కోరుకుంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో ఎంతగానో ప్రయత్నాలు జరగాలి. విస్తృత ఏకీభావం, సమగ్ర చర్చలు, సంప్రతింపుల ద్వారా విద్యావిధానంలో మార్పు తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలి. అందుకోసమే ప్రభుత్వం నిరుడు జనవరిలో ఈ సమీక్ష ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

**విస్తృత సంప్రతింపులు**

పాఠశాల విద్యకు సంబంధించి 13 అంశాలను ఎంపికచేయడం జరిగింది. అభ్యసన ఫలితం, మాధ్యమిక విద్య, వృత్తి విద్య, పరీక్షలు, ఉపాధ్యాయ విద్య, సమాచార సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, బోధనాభ్యాస ప్రక్రియ, పాఠశాల విద్యావిధానాలు, సమ్మిళిత విద్య, భాష, బాలల ఆరోగ్యం వంటివి వాటిలో ఉన్నాయి. పాఠశాల విద్యకు సంబంధించి ఈ అంశాల ఔచిత్యం గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇంకెవరైనా, ఏమైనా సూచనలు చేయవచ్చు. ఉన్నత విద్య విషయంలో 20 అంశాలను ఎంపిక చేశాం. ఉన్నత విద్య నిర్వహణ, నాణ్యత, నియంత్రణ, కేంద్ర సంస్థలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, నైపుణ్యాభివృద్ధి, సార్వత్రిక విశ్వ విద్యాలయాలు, ప్రాంతీయ అసమానతలు, లైంగిక, సామాజిక అసమానతలు, సామాజిక అనుసంధానం, పరిశోధన, నవీకరణ, నవీన పరిజ్ఞాన సముపార్జన వంటివి ఈ 20 అంశాల్లో ఉన్నాయి. ఇంకా అనేక అంశాల గురించీ ఆలోచించ వచ్చు. 2015 జనవరి 26న పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ సంప్రతింపులు రూపేణా ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అందులో ప్రజల ముందు కొన్ని ఆలోచనలు ఉంచడంతో పాటు వారి అభిప్రాయాలు, సూచనల కోరడం జరిగింది. గతేడాది అక్టోబరు 31 నాటికే దానిపై 29,000కు పైబడి స్పందనలు అందాయి.


ఈ ప్రక్రియ మీద 2015 మేలో 1,10,000 గ్రామాలు, 3,015 బ్లాకులు 406 జిల్లాలు, 962 స్థానిక సంస్థల్లో అట్టడుగు స్థాయిలో సంప్రతింపులు మొద లయ్యాయి. వివిధ విద్యాకమిటీల సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యావ్యవస్థతో సంబంధం ఉన్నవారంతా ఈ అంశాలపై చర్చలు జరిపి, సూచనలు చేశారు. పాఠశాల,ఉన్నత విద్యారంగాలపై 21 రాష్ట్రాలూ తమ స్పందనలు తెలియజేశాయి. ఆ ప్రక్రియ పూర్తి అయ్యాక 2015 సెప్టెంబరు, అక్టోబర్‌లలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆరు జోనల్ మీటింగులు జరిగాయి. అందులోపాలుపంచుకొన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ సూచనలు అందజేశాయి. అనేక రాష్ట్రాల విద్యామంత్రులూ ఈ జోనల్ సమావేశాల్లో పాల్గొన్నారు.

ఈ చర్చలు, సంప్రతింపుల దరిమిలా అందిన సూచనలు కొన్ని లక్షల పేజీలు దాటాయి. వాటిని క్రోడీకరించి, వర్గీకరించేందుకు టీఎస్ఆర్ సుబ్రమణియన్ కమిటీనే ఏర్పాటుచేయడం జరిగింది. కొత్త విద్యావిధాన ముసాయిదా రూపకల్పన కోసమే ఈ కమిటీని నియమించారంటూ కొందరు అర్థాలు తీశారు. సూచనల్లో చాలావాటిని సుబ్రమణియన్ కమిటీ పరిశీలించింది. 90 సంస్థలతో స్వతంత్రంగా అయిదు ప్రాంతీయ సమావేశాలు జరిపింది. ఆ సందర్భంగా కమిటీకి 120 సూచనలు అందాయి. ఈ సంప్రతింపుల ప్రక్రియ ముగిశాక, ముసాయిదా జాతీయ విద్యావిధాన రూపకల్పనపై భారత ప్రభుత్వానికి తన సిఫార్సులను కమిటీ అందజేసింది. కింది నుండి పైస్థాయి దాకాసాగిన సంప్రతింపుల ప్రక్రియ సందర్భంగా వచ్చిన సూచనలు, వాటితోపాటు సుబ్రమణియన్ కమిటీ చేసిన సిఫార్సులూ కొత్త విద్యావిధానంపై విస్తృతస్థాయి చర్చ ప్రారంభించడానికి కీలక ముడిసరకులుగా ఉపయోగపడతాయి. అంతే తప్ప, సుబ్రమణియన్ కమిటీ సిఫార్సులనే ముసాయిదా కొత్త విద్యావిధానంగా భావించరాదు. ఈ విషయాన్ని అంతా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే అదింకా క్యాబినెట్ ముందుకు రాలేదు. దానిమీద క్యాబినెట్ ఆమోదముద్రా వేయలేదు. అందువల్ల, కొత్త ముసాయిదా విద్యావిధానం కోసం రూపొందించిన ముసాయిదాగనే దాన్ని పరిగణించాలి.

కొత్త విద్యావిధానాన్ని ఏ ప్రాతిపదికమీద రూపొందించాలనుకుంటున్నామో ఈ సందర్భంగా స్పష్టం చేయదలిచాను. భారత్ ముందు నిలిచిన సవాళ్లను అధిగమించి, ప్రతి ఒక్కరికీ అవకాశం ఇచ్చేందుకు వీలుగా చేరువ, అందుబాటు, నాణ్యత, నిష్పాక్షికత, జవాబుదారీతనం అనే అయిదు మూలస్తంభాల మీద కొత్త విద్యావిధానమనే భవంతిని నిర్మించదలిచాం. గడచిన 70 ఏళ్లలో విద్యను అందరి ముంగిళ్ళకు తీసుకెళ్లగలిగాం. విద్యారంగాన్ని విస్తరించాలనే లక్ష్యాన్ని ఆచరణాత్మకంగా అందుకోగలిగాం. ప్రాథమిక నుంచి ఉన్నద విద్య దాకా అన్ని స్థాయిల్లో విద్య నాణ్యతను మెరుగుపరచి, ప్రామాణిక విద్యను అందించడం ఎలాగన్నది ఇప్పుడు మనముందున్న అతిపెద్ద సవాలు. అందువల్ల కొత్త విద్యావిధానంలోనాణ్యతా ప్రమాణాలతో అత్యధిక ప్రాధాన్యతమివ్వబోతున్నాం. సామజిక న్యాయం, నిష్పాక్షికత అన్నది కొత్త విధానంలో అవిభాజ్యంగా అంతర్నిహితంగా ఉంటాయి. ఈ కీలకాంశాలను పొందుపరచడం ముఖ్య లక్ష్యం. విద్య నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడం, అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు సమానవకాశాలు కల్పించడం ఎలాగన్నది మనముందు అసలైన సవాలు. అందుకే ఈ విషయంలో మీ విలువైన


# బతుకుకు సార్థకత చేకూర్చే చదువు కావాలి!

## ఇప్పటి చదువులు ఉద్యోగాలకే పరిమితమవ్వు తున్నాయ్



# జాతీయతను మరచిపోతున్న మన వారు జాతీయ పతాకకర్త, మన తెలుగువాడు పింగళి వెంకయ్యగారిని తెలుసుకోవడం అవసరం

బ్రిటిషువారు భారతదేశాన్ని బీదదేశంగా చేసి వెళ్ళిపోయారు. అంతకు పూర్వం ఏవేవో దేశాల నుంచీ వచ్చిన ముస్లిములు, దేశాన్ని కొల్లగొట్టి, ధన, కనక, రత్న రాసులను ఎత్తుకొనిపోయారు. ఎత్తుకుపోయినంతగా ఎత్తుకుపోవడమే గాకుండా, కొందరు ఇక్కడే తిష్ట వేశారు. బలవంత మతమార్పిడులు చేసారు. దేవాలయాలపై, మసీదులు కట్టారు. ఇప్పటికీ కాశీ, మధుర దేవాలయాలనానుకుని ఉన్న మసీదులు కనబడుతున్నాయ్



తరువాత వ్యాపార నిమిత్తార్థమనే సాకుతో వచ్చిన బ్రిటిషువారు రెండు మతాల మధ్యన చిచ్చుబెట్టి, దేశం రెండుగా విడిపోవడానికి కారకులయ్యారు. భరతఖండము, భారతదేశం, అను పేర్లకు కాలదోషం పట్టి హిందూదేశమైంది. మరి కొంత కాలదోషం తగిలి ఇండియాగా పేరు స్థిరపడింది.

ఇండియా పేరు ఎలా స్థిరపడిందీ– యనెడు మీనమేషాలు లెక్కించే కన్న, వందల సంవత్సరాల క్రితం భరతవర్ష, భరతఖండ, భారత సంస్కృతి 70 ఏళ్ళ నుంచీ యెలా యెలా పంజాబు మెయిలు వేగంగా మార్పు చెందుతూ వచ్చిందోనని చెప్పడం సాధ్యం కాదని చెప్పుట కొంతదుర్ముహూర్త ఫలితమేమోనని అని పిస్తుంది. అనిపించడమే కాదు వాస్తవం అనవలసి వస్తుంది. నాలుగింగ్లీషు అక్షరాలొచ్చిన ప్రతివాడు ఇండియా అనీ, తాను ఇండియన్ అనీ అంటున్నాడు. దరఖాస్తుల్లో, ప్రభుత్వ, ప్రభుత్వేతర పత్రాల్లో వ్రాస్తున్నాడు. ఐక్యరాజ్య సమితి పత్రాల్లో కూడా 'ఇండియా' అనే ఉన్నది.

ముస్లిములు విడివడి పాకిస్థాన్ అని పేరుపెట్టుకున్నప్పుడు మన దేశ పాలకులు హిందూస్థాన్ అనుకోరెందువలనో నా ఊహకు అందడం లేదు. స్వాతంత్ర్య పోరాట యోధులమనుకునే పెద్ద పెద్ద నాయకుల కేనా ఈ భావన కలుగకపోవడం ఆశ్చర్యకరంగా ఉన్నది. అడుగడుగునా సత్యాగ్రహం అనే దేశపెద్దల మదిలో ఆలోచన కలుగలేదు.

నిజం నిష్ఠూరంగా ఉంటుంది కానీ ఈ దేశంలోని నిజమైన మైనారిటీలు హిందువులే! 70 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో వారికే ప్రత్యేకతలున్నాయ్. వారి ధర్మాదాయ, దేవాదాయ సంస్థలపై అజమాయిషీలేమిటి?

మా తాతగారు మా స్వగ్రామంలో కట్టించిన శివాలయంమ్మీద కూడా అధికార పెత్తనం ఉన్నదని విన్నాను. దేవాదాయ ధర్మాదాయ సంస్థ అన్ని ప్రార్థనాలయాలనూ ఒకే విధంగా చూడాలి. కులరహితంగా అందరూ దేవాలయాలను దర్శించి పూజలూ, పునస్కారాలూ జరిపించుకోవచ్చునని ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు పూర్వపు లోక్‌సభ అధ్యక్షులు అనంతశయనం అయ్యంగార్లు ప్రభృతులెప్పుడో చెప్పారు. వారే అందరికీ దేవాలయ ప్రవేశం కల్పించారు. ఈ విషయమెరుగకుండా ఓ తొత్తు అగ్రజాతి అంటూ పెక్కు విమర్శలు చేసాడు.

స్వాతంత్ర్య పోరాట సమయంలోగానీ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత గానీ అందరూ కలసికట్టుగా ఉంటూ దేశ సమగ్రతనూ, అభివృద్ధినీ ధ్యేయంగా చేసుకోవాలని నిర్దేశించారు. ఐదు వేళ్లూ కలిసినప్పుడు అన్ని పనులనూ చేసుకోగల మనే సిద్ధాంతాన్ని బలం చేకూర్చారు. దేశ సమగ్రత కోసం పటేల్ సదా కృషి చేశారు. ●

సూచనలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సూచనలు సమర్పించడానికి గడువును ఇప్పటికే 2016 సెప్టెంబరు 30 వరకు పొడిగించాం. ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్త విద్యావిధానంపై రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ సైతం జరిగింది. రాజ్యసభలో కొంతమంది సభ్యులు చేసిన డిమాండు మేరకు విద్యారంగంపై ఆసక్తిఉన్న, విద్యారంగంలో పనిచేసి ఎంపీల కోసం కొత్త విద్యావిధానం మీద కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించాలని యోచిస్తున్నాం.

### సూచలనకు ఆహ్వానం

కొత్త విద్యావిధానంపై రాజకీయం చేయడానికి కొంతవరకు ప్రయత్నిస్తున్నారు. విద్య అన్నది జాతీయ అంశం. ఏదో ఒక పార్టీకి చెందిన వ్యవహారం కాదు. అందువల్ల అలా జరగరాదని కోరుకుంటున్నాను. ప్రభుత్వం ఉద్దేశం మీద అనవసరంగా అనుమానాలు రేకెత్తిస్తున్నారు. అపోహలు కలిగిస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్నారు. దానివల్ల ఎలాంటి ఉపయోగమూ ఉండదు. ఏ రకమైన ఫలితము ఒనగూడదు. రాజ్యాంగంలోని 29, 30 అధికరణల్లో పొందుపరచిన మైనారిటీ విద్యా సంస్థల హక్కులను కాలరాయబోతున్నారంటూ కొన్ని చోట్ల కొంతమంది నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. రాజ్యాంగంలో హామీ ఇచ్చిన ఏ హక్కుకూ విఘాతం కలిగించే ఉద్దేశం మాకెంతమాత్రం లేదని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. పైపెచ్చు ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, ఓబీసీలు సమా సమాజంలోని అణగారిన వర్గాలు అన్నింటికీ సమాన విద్యావకాశాలు కల్పించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని సంకల్పించాం. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన దృక్పథంతో ఉన్నారు. నిర్దిష్ట మార్గనిర్దేశం చేస్తున్నారు. పదేళ్ల విరామం తరువాత ఇటీవల జరిగిన అంతర్రాష్ట్ర మండలి సమావేశంలో చర్చకు వచ్చిన నాలుగు అంశాల్లో నాణ్యమైన విద్య అన్నది ఒకటి. దానిపై జరిగిన చర్చల్లో నేనూ పాలుపంచుకున్నాను. ముఖ్యమంత్రులు చెప్పింది విన్నాను. ఎంతోసంతోషం కలిగింది. విద్య నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని వారంతా నొక్కి చెప్పారు. అందుకోసం తమ ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను వివరించారు. ఇదొక శుభారంభం. ప్రస్తుత పరిస్థితుల్లో ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా అధిగమించడంతోపాటు రాబోయే తరాలకూ భవ్యమైన భవిష్యత్తుకు మార్గం ఏర్పరచడానికి, తద్వారా దేశాన్ని దివ్యమైన దారిలో నడపడానికి పటిష్ఠమైన విద్యావిధానం అత్యవసరం. దాన్ని ఎలా నిర్మించాలన్నదానిమీద వచ్చే సెప్టెంబరు 30 లోగా సూచనలు ఇవ్వవలసిందిగా సంబంధీకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

– ప్రకాశ్ జవదేకర్

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341

# గురువులందు సద్గురువులు వేరయా! ఎంచి చూడవయా సద్గురువులెవరో?

– సాయిబాబా పత్రికలోని శ్రీమతి వేదవతి గారి వ్యాస సంక్షిప్త సారాంశం –

మన సమాజంలో ఆధ్యాత్మికతకు కొదువలేదు. ఎక్కడ చూసినా ఏ మతంలో చూసినా, ఏ సమాజంలో చూసినా ఎంతోమంది స్వాములు, బాబాలు, పాస్టర్లు, ఫాదరీలు.. ఇలా ఎందరో దైవం గురించి చెప్పేవారున్నారు. పూజలు, ప్రార్థనలు, భజనలు, ఏకాహాలు, అన్నదానాలు, సంఘసేవా కార్యక్రమాలు వంటివి పెరిగిపోతూనే ఉన్నాయి. ఒక వైపు ఇలా ఆధ్యాత్మికత పెరిగిపోతుంటే ప్రజలలో ధర్మం నెలకొనే బదులు ఇంకా ఇంకా అధర్మము అన్యాయమూ వైపు సమాజం పయనిస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా ప్రజలలో శాంతి, సౌభ్రాతృత్వము సామరస్యము పెరిగే బదులు హింస, స్పర్ధ, విభేదం, అవినీతి పెరిగిపోతున్నాయి. ప్రజలందు ఆత్మవిశ్వాసము, ధైర్యము సన్నగిల్లుతున్నాయి. నీచాతినీచమైన అకృత్యాలు, ద్వేషాలు, యుద్ధాలు పెరిగిపోతున్నాయి. ఇంతమంది ఆధ్యాత్మికవేత్తలు వుండగా ఇలా జరగడమేమిటి. అసలు సమస్య ఇక్కడే వున్నది. ఈ ఆధ్యాత్మికవేత్తలు అసలైన ఆధ్యాత్మికవేత్తలేనా లేక కపట గురువులా?



అసలు ఈ కలియుగంలో అంతమంది ఆధ్యాత్మిక వేత్తలు, ఆత్మజ్ఞానులు వుండడం సాధ్యమా?

ద్వాపరయుగంలోనే శ్రీకృష్ణుడు ఆత్మజ్ఞానం కోసం తపించేవారు. వేలమందిల్లో ఏ ఒక్కడో భక్తుడై వుంటాడు. ఇక ఆత్మజ్ఞానం నిజంగా పొందినవాడు లక్షలమందిలో ఒక్కడుంటారు. వారిలో కోట్లమందిలో ఒక్కరు సద్గురువు.

ద్వాపరయుగంలోనే అదే పరిస్థితి. ఇక ఇంకా అధర్మంతో నిండిన ఈ కలికాలంలో నిజమైన ఆత్మజ్ఞాని ఎంతో అరుదు. నిజమైన సద్గురువు ఈ కలియుగంలో లభించడం చాలా చాలా అరుదైన అద్భుతం. అంటే మనచుట్టూ వుండేవారిలో ఎక్కువశాతం కపట గురువులే. మరి వారంతా కపట గురువులే అయితే వారివద్దకు అంతమంది జనం ఎలా వెళ్తారు? అనేది ప్రశ్న.

ప్రజల అమాయకత్వాన్ని అసహాయతను ఆసరగా తీసుకుని ఎదిగే కపటగురువులు వారిని తమ దగ్గరకు రప్పించుకోవడానికి చక్కటి ఆకర్షణీయమైన కృత్రిమ ప్రశాంతవాతావరణాన్ని, కృత్రిమ సాత్విక ప్రవర్తనను ప్రయోగిస్తారు. తమ కష్టాలు తీర్చుకోడానికో, కోరికలు నెరవేర్చుకోడానికో వచ్చిన అమాయక ప్రజలను ప్రేమతో, ఆదరణతో ఆహ్వానించి వారిని ఆకర్షిస్తారు. అటుపై వారి సమస్యను, బలహీనతలను తెలుసుకుని వాటిని తొలగించే మిషపై వారి నుండి భారీగా ధనాన్ని బహుమానాలను తీసుకుంటారు. వారి వారి సంస్థలలో పదవులను, బాధ్యత లను అప్పగిస్తారు.

కపట గురువులు సాధనలో ఎంత ముందుకెళ్ళినప్పటికీ పాండిత్యము వున్నప్పటికీ, సిద్ధులు సంపాదించినప్పటికీ పూర్ణత్వం పొందలేరు. తమ తమ బలహీనతలకు బానిసలై అవతలివారిని తమ స్వప్రయోజనాలకు వాడుకుంటారు. తామే దైవాలమనీ, సద్గురువులనీ తమను తాము వంచించుకుంటూ భక్తులను వంచిస్తారు.

కపట గురువుల వద్ద కూడా నిజమైన సద్గురువు వద్ద వలెనే భక్తులకు ఎన్నో అనుభవాలు కలుగుతున్నాయి. వారి కష్టాలు, కోరికలు తీరుతున్నాయి. తమ గురువు సర్వజ్ఞత్వం అనుభవమవుతోంది కదా! అసలు కపట గురువుల వద్ద కూడా అనుభవాలు రావటం సాధ్యమేనా? అనిపించవచ్చు. సాధ్యమే అని నిరూపిస్తాయి. వివిధ గురువులకు చెందిన వివిధ శిష్యుల/ భక్తుల అనుభవాలు. మరి కపట గురువుల వద్ద భక్తులకు అనుభవాలు ఎందుకు కలుగుతున్నాయి? అన్నది ప్రశ్న.

దానికి సమాధానాలు రెండు– (1) సాధన ద్వారా కొన్ని సిద్ధులను సంపాదించి వాటిని ప్రజలకు ప్రదర్శించి చిల్లర మహిమలు, ప్రశ్నలు, వాక్చాతుర్యాన్ని ప్రయోగించి అమాయకులైన భక్తులను వంచన చేసి భయపెట్టి, తమవైపు తిప్పుకుంటారు. (2) ఇంకో సత్యం కూడా ఇందులో ఇమిడి ఉన్నది. గురువు కపటత్వం కలవాడే కానీ నిజానికి అతని భక్తులు సేవించేది ఆయన 'ఆత్మజ్ఞాని' అనే తమ భావాన్ని, అభిప్రాయాన్ని, అంటే వారి అంతరంగంలో వారు సేవిస్తున్నది ఆత్మజ్ఞాని అయిన సద్గురువునే! ఎందుకంటే తామాశ్రయించిన వ్యక్తి కపటగురువని తెలియనందువలన! కనుక వారు నిజాయితీగా సేవిస్తున్నది ఆ కపటగురువులు రూపంలో వున్న సద్గురువు భావాన్నే! ఆధ్యాత్మిక అనుభవానికి భావమే ప్రధానము. గనుక వారి వారి భావానన్నుసరించి వారికి అనుభవాలొస్తాయి. అయితే ఆ కపటగురువు ఈ ఉన్నత భావాన్ని ఆలంబనగా చేసుకొని తనకున్న ధన, కీర్తి, వ్యామోహాలను సంతృప్తి పరచుకునేందుకు భక్తులను వంచన చేయడం లోకంలో చూడవచ్చు. తద్వారా తాను పతనమై భక్తులను కూడా పతితులను చేస్తాడన్నమాట. అది ఎంతో ప్రమాదకరం.

ఇక్కడ ఒక విషయం జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. భక్తులకు కలిగే అనుభవాలు వారి గురువుయొక్క పూర్ణత్వానికి కొలమానాలు కావు. అవి కపటగురువుల వంచనకు లోబడినవైనా అవ్వాలి లేదా భక్తుని భావానికి నిదర్శనాలు అవ్వాలి. చాలా అరుదుగు వుండే ఆత్మవంచనే లేకుండా నిజాయితీగా కపట గురువును సేవించే సచ్ఛిష్యుడు/ సద్భక్తుని విషయంలో అనుభవాలు అతని నిజాయితీకి నిదర్శనాలు. అయితే భక్తులలోనూ అంతటి నిజాయితీపరులుండరు గనుక వారిలో ఎక్కువమందికి జరిగే ఎక్కువశాతం అనుభవాలు వారి భావావేశానికి, చిత్తభ్రాంతికి, ఋణానుబంధానికి ఫలితాలవ్వచ్చు

అంటే భక్తులకు కలిగే అనుభవాలననుసరించి ఒక గురువు కపటత్వం వున్నవాడో, సద్గురువో తేల్చలేము. మరి దేనిని బట్టి తెలుసుకోవచ్చు? అని అడగవచ్చు. దానికి సమాధానం మనం తేల్చలేము అన్నదే. ఎందుకంటే మనం సామాన్యులం. అజ్ఞానులం. కనుక మనకు సద్గురువును గుర్తించే సామర్థ్యం వుండదు. మరి ఈ సమస్యకు పరిష్కారం?

ఈ సమస్య ఎతో ముఖ్యమైనది. ఈ విషయం గ్రహించే పూజ్యశ్రీ మాస్టరుగారు ఒక నిర్దుష్టమైన శాశ్వతమైన, ఉత్తమమైన పరిష్కారం కనుగొన్నారు. అదే 'శ్రీగురుచరిత్ర' పారాయణ సాంప్రదాయం. ఈ ఉత్తమమైన సాంప్రదాయం అనాదిగా మహారాష్ట్ర దేశంలో కొనసాగుతూనే వున్నది. సద్గురు సాన్నిధ్యం కోరుకునే అర్థులకు, అర్థార్థులకు, జిజ్ఞాసువులకు, ముముక్షువులకు శ్రీగురుచరిత్ర పారాయణ సాక్షాత్తు దత్తాత్రేయ స్వామి ఆదేశం మేరకు సరైన సద్గురువును చూపి ఆయన కృపకు పాత్రులను చేస్తుంది. ఇంతకన్నా క్షేమకరమైన, నిర్దుష్టమైన మార్గం మరొకటి లేదు. శ్రీగురుచరిత్ర పారాయణ ద్వారా సద్గురువు లభించి మనం సేవించేలోపు మనలను ఆదుకోవడానికి సాక్షాత్తూ దత్తాత్రేయుని పరిసమాప్తి లేని పూర్ణావతారమైన శ్రీసాయినాథులు వున్నారు. ఆయనను ఆశ్రయించి తరించడమెలాగో చూపిస్తూ పూజ్యశ్రీ భరద్వాజ మాస్టరుగారు అమ్మగారు మనకు మార్గదర్శకులై విరాజిల్లుతున్నారు.

**(సశేషం)**







# జుబిలీహిల్సులోని చాలా పెద్దమ్మ సురారులమ్మ

**మొక్కితే కరుణిస్తుంది. కోరితే వరమిస్తుంది. ప్రదక్షిణ చేస్తే నీడై నిలుస్తుంది. జూబ్లీహిల్సు పెద్దమ్మ.. మనస్సున తల్లి! ఆలయ ఆవరణలో కాలుపెట్టగానే అమ్మ ఒడికి చేరినంత నిశ్చింత!**

మహిషాసురుడనే రాక్షసుడు.... ముల్లోకాల్ని పీడించేవాడు. యజ్ఞ యాగాదుల్ని నాశనం చేసేవాడు. రుషి పతుల్ని చెరబట్టేవాడు. ఇంద్రాదులను తరిమి కొట్టేవాడు. త్రిమూర్తులు కూడా ఆ ధాటికి తట్టుకోలేక పోయారు. 'పాహిమాం' అంటూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని ఆశ్రయించారు.

మహిషు మహా బలవంతుడు. వరగర్వంతో విర్రవీగుతున్నాడు. మహాశక్తి ముందు రాక్షస శక్తి చిన్నబోయింది. కానీ అంతిమ విజయం అమ్మవారిదే. ఆ సుదీర్ఘ పోరాటంలో అలసిసొలసిన మహాశక్తికి కాస్తంత విశ్రాంతి అవసరమనిపించింది. దుర్గమమైన అడవుల్లో.. బండరాళ్ళ మధ్య కొద్ది రోజులు సేదతీరింది. అదే ఇప్పటి జుబ్లీ హిల్స్‌లో ప్రస్తుతం పెద్దమ్మ దేవస్థానమున్న ప్రాంతమని స్థానిక నమ్మకం.

పెద్దమ్మ అన్న మాట ఏ పురాణాల్లోనూ కనిపించదు. ఏ స్తోత్రాల్లోనూ వినిపించదు. ముగ్గురమ్మల మూలపుటమ్మే. పెద్దమ్మ! ఏడు ఎకరాల ఆవరణలో విస్తరించిన ఆధ్యాత్మిక క్షేత్రం... జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడిలో హైదరాబాదు నాలుగువందల సంవత్సరాల భాగ్యనగర నిర్మాణానికి చాలా చాలా ముందే ఉంది. వేల సంవత్సరాల క్రితమే జూబ్లీ హిల్స్ ఆదిమ తెగలకు ఆవాసంగా ఉండేదంటారు. వేటే జీవనంగా బతికే ఆ అమాయకులు తమ కులదేవత పెద్దమ్మ తల్లిని భక్తితో కొలిచేవారు. మంచి జరిగితే నైవేద్యాలిచ్చి అమ్మ సమక్షంలో సంబరాలు జరుపుకునేవారు. చెడు జరిగితే జంతు బలులతో తల్లికి శాంతులు జరిపించేవారు.


కాల ప్రవాహంలో ఆ తెగలు అంతరించిపోయాయి. జూబ్లీహిల్స్ అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారింది. అలానాట అమ్మతల్లి ఆనవాళ్ళు మాత్రమే మిగిలాయి. రెండున్నర దశాబ్దాల క్రితం దాకా... ఇక్కడో చిన్న ఆలయం ఉండేదట. ఎవరైన వచ్చి వెలిగిస్తే దీపం వెలిగేది. లేదంటే లేదు. ఆ సమయంలో రాత్రిళ్లు అమ్మ అడుగుల సవ్వడులు వినిపించేదని స్థానికులు చెబుతారు.

కాంగ్రెస్ దివంగత నేత పి. జనార్ధన్‌రెడ్డికి అమ్మవారంటే మహాభక్తి. తల్లి ప్రేరణతో ఆయన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. 1993లో ప్రారంభమైన నిర్మాణం ఏడాదికల్లా పూర్తయింది. హంపీ విరూపాక్ష స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఐదు అంతస్థుల ఎత్తులో గర్భగుడి, ఏడంతస్తుల్లో రాజగోపురం, గణపతి, లక్ష్మి సరస్వతి ఆలయాలు ప్రాణం పోసుకున్నాయి. నిజానికి, ప్రభుత్వం అప్పట్లో ఇక్కడ ఉన్నతాధికారుల నివాస సముదాయాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. పీజేఆర్ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. పట్టుబట్టి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. పెద్దమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు, శాకంబరి ఉత్సవాలు, ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి మంగళవారం నాగదోష పూజలు చేస్తారు. మాఘశుద్ధ పంచమి నుంచి సప్తమి వరకు వార్షిక రథోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది. మంగళ, శుక్రవారాల్లో పదిహేనువేల మందీ, పర్వదినాల్లో లక్షమందీ అమ్మవారిని దర్శించుకుంటారు.

ఆలయానికి వచ్చే భక్తులు అమ్మవారిని కళ్లారా చూసుకుని మనసారా స్మరించుకోడానికి అవసరమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని ధర్మకర్తలమండలి కల్పిస్తోంది. భక్తుల కోసం వసతిగృహాలు కట్టింది. అమ్మవారి సేవకే జీవితాల్ని అంకితం చేసిన అర్చకుల కోసం నివాస సముదాయాన్ని నిర్మించింది. ముల్లోకాల మూలపుటమ్మ ఊరేగడానికి అందమైన రథాన్ని తయారు చేయించారు. నవశక్తి, నాగదేవత ఆలయాలు వెలిశాయి. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణ మండపం నిర్మించారు. ఉత్తర దిక్కున యాగశాల, పుష్కరిణి ఉన్నాయి. ఆలయ ప్రాంగణంలో... భారీ శంఖ-చక్ర- త్రిశూలాలు ప్రత్యేక ఆకర్షణ ప్రతి మంగళవారం, శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ఇందుకు ప్రత్యేకంగా రెండంతస్థుల భవనాన్ని నిర్మించారు. పెళ్ళిళ్లు, పుట్టినరోజులు, పరీక్షల్లో పిల్ల ఉత్తీర్ణతలు.

ఏకాస్త మంచి జరిగినా అన్నదాన కార్యక్రమానికి తమవంతు విరాళం అందిచేవారెంతోమంది భక్తుల నుంచి అందే విరాళాలపై వచ్చే వడ్డీతో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రస్తుతం ఉన్న నలభై షెడ్ల స్థానంలో నూట ఇరవై షెడ్లను నిర్మించే ఆలోచన ట్రస్టీ పి. విష్ణువర్ధన్‌రెడ్డి పూర్తి చేశారు.

*(దాసరి భాస్కర్ న్యూస్‌టుడే, జూబ్లీ హిల్స్‌కు కృతజ్ఞతలు)*



# భారీ చిత్ర నిర్మాణం 'బాహుబలి' తెలుగులో నిర్మాణం జరిగి విజయపతకం ఎగురవేయడం శుభసూచకం!

చక్కని కథ ఉండీ, దృశ్యీకరింప చాకచక్యం కలిగి ఉంటే – విజయం గాకుండా ఉంటుందా?

విశ్వగగన వీథుల్లో విజయపతాకము నెగర వేసిన నిర్మాత, దర్శక, సాంకేతిక వి(ప్ర)జ్ఞులకు జేజేలు!

చంద్రలేఖ చిత్రం తరువాత అంతటి భారీ యెత్తున, భారీ సెట్టింగులతో నిర్మించబడిన చిత్రం 'బాహుబలి' కథా కథన బాహుబలం, స్క్రీన్‌ప్లే సాంకేతిక బలంగా నిర్మింపబడిన చిత్రమూ 'బాహుబలి'యని ప్రశంసించదగిన చిత్రం!!

జెమినీ వాసన్ 'చంద్రలేఖ' చిత్రం నిర్మించబడినప్పుడు కథానాయకుడు ఎం.కె. రాధ గాని ప్రతినాయకుడు రంజన్‌గానీ, నాయకి టి.ఆర్. రాజకుమారిగానీ పేరొందిన నటీనటులుగానీ స్టార్ వాల్యూగలవారు కారు. జెమినీ వాసన్ తన చిత్రనిర్మాణంలోని భారీతనం, సెట్టింగులూ, వందకుపైగా నటీమణులు వాద్యడ్రమ్ములపై చేసిన బృహన్నృత్యమే ఒక ముఖ్య కారణమైతే ఎస్.రాజేశ్వరరావు సంగీత దర్శకత్వం మరో కారణం. వీటికి తోడు ఛాయాగ్రాహకుడు ఆ భారీ నృత్యాన్ని ఒకే పర్యాయం కెమెరాలో సంధింపచేయడం ప్రధాన కారణం.

ఇన్నాళ్ళకు 'బాహుబలి'లో అలాంటి బృహత్సరళిలో సెట్టింగులూ, పేరొందిన సహతారాగణం ముఖ్య కారణమైంది. తెలుగు చిత్రరంగంలో 100 కోట్లకు మించి ఖర్చు పెట్టిన బృహత్తనం ప్రతీ ఫ్రేములోనూ కనిపిస్తుంది.

ఎంతో ఖర్చుపెట్టి ప్రసిద్ధ తారాగణంతో చిత్రాలు నిర్మించినా, బలమైన కథ, కథనం లేకపోతే ఆ చిత్రం రాణించదు; ప్రజాభిమానం పొందదు. ఎంతో కాలం తరువాత బహుళ చిత్రాభిమానులు ఆనందించే చిత్రం నిర్మించినందుకు రథసారథి (డైరెక్టర్)ని అభినందిస్తున్నాం. ఇదొక కుటుంబ సభ్యుల కృషితో నిర్మింపబడిన చిత్రం. చిత్ర దర్శకుని తండ్రే కథకుడు, చిత్ర దర్శకుని సోదరుడే సంగీత దర్శకుడు. కథానాయక పాత్ర ధరించిన ప్రభాస్ నటనా సామర్థ్యాన్ని 'బాహుబలి' బాగా ఉపయోగించుకున్నది. మొగల్తూరు రాజ దర్బారు వారసుడు కాబట్టి తన వంశాకుర దర్పాన్నీ బాగా ప్రదర్శించ కలిగాడు. ఎంతో బ్రహ్మాండ శైలిలో చిత్రం నిర్మించినా, నాయక లక్షణాలు గల ధీరనాయకుడని నిరూపించుకున్నాడు. ఏ కోణం నుంచి చూసినా చంద్రలేఖ స్థాయిని మించిన చిత్రమేనని చూచిన వారందరూ చెబుతున్నారు. తెలుగేతరులు చెబుతున్నారు. సెహబ్బాష్ రాజమౌళీ– నీవే భాషలోని చిత్రాన్నైనా విజయవంతం చేయగలవని ఆశీర్వదిస్తున్నాం.

## ఆనాడు 'చంద్రలేఖ' ఈనాడు 'బాహుబలి'

తెలుగు చలనచిత్ర రంగంపై ధృవ నక్షత్రములుగా రెండే చిత్రాలు నిలిచి ఉన్నాయ్.


తెలుగువాడు గాకున్నా, తెలుగు సువాసనల వాసునిగా కీర్తిగాంచిన ఎస్.ఎస్.





వాసన్ నిర్మించిన 'చంద్రలేఖ' ఒక బృహత్తర చిత్రంగా మేధావులకు సైతమూ అంతుబట్టని భారీచిత్రంగా ఆ సేతుహిమాచల పర్యంతమూ అత్యద్భుత విజయాన్ని సాధించింది. అందు తెలుగు సాంకేతిక విజ్ఞుల ప్రతిభ అమితంగా ఉంది. ముఖ్యంగా ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకత్వంలో వందలాది రాండోళ్ళపై వందలాది నర్తకులు జరిపిన నృత్య విన్యాసం ఇంతవరకూ ఏ చిత్రంలోనూ రానేలేదు. వందలాది నర్తక నర్తకీ మణులు నటించిన బృంద నృత్య బాలే చూడ సాధ్యమా అనిపించింది. ముందు తమిళంలోనూ, తరువాత హిందీలో నిర్మించబడిన ఈ చిత్రంలో నటించిన పాత్రధారులు పెద్ద నటులు కానే కారు. చంద్రలేఖ పాత్రధారిని టి.ఆర్. రాజకుమారి అప్పటికి పేరొందిన నటీమణి కాదు. అంత అందాల అరివేణి కాదు. ఛామన ఛాయ కన్నా ఓ ఛాయ తక్కువగానున్నా అపురూపపు అందాల రాశిగా చూపించారు. నాయక ప్రతి నాయకులుగా నటించిన ఎంకే రాధ, రంజన్ లిరువురూ అప్పటికి పెద్ద నటులు కారు. అటువంటి నటులతో చంద్రలేఖ పెద్ద బాక్సాఫీస్ హిట్ అయ్యింది. భారీ సెట్టింగులు, వందలాది భారీ డ్రమ్ములపై అందమైన నర్తకీమణులను ఒకే ఫ్రేములో చూపడం, వీటన్నిటికి శ్రవ్య, చక్షువులకు విందుగూర్చే లలిత కళాభరితమైన వాయిద్యముల నవరసధ్వనిలో సర్వజ్ఞానేంద్రియములను నూటికీ నూరింతల రెట్టింపు వాయిద్యముల శ్రవణ సౌష్టమైన సంగీతం స్వరకర్త సాలూరు రాజేశ్వరరావు నేపథ్య సంగీత సౌరభమే కారణం. ఫోటోగ్రఫీ మేళవింపు నారద తుంబుర నాద ద్వయవాద్య ధ్వనులూ ప్రేక్షకులు ఊహించని సంతృప్తిని కల్పించాయ్. భారతదేశంలోనే గాకూడంగా బాలీవుడ్, హాలీవుడ్‌ల్లో బ్రహ్మాండ విజయ యాత్ర చేసింది. చంద్రలేఖ విజయయాత్ర అనన్తరమ్ అంతటి అత్యున్నత ప్రమాణాలతో నిర్మింపబడిన చిత్రం 'బాహుబలి' చిత్రం రాజమౌళి దర్శకత్వంలో విజయం సాధించడం సామాన్య విషయం కాదు రాజమౌళి అవిశ్రాంత కృషి ఉన్నది. ఆ కృషి వెనుక ఆయన కుటుంబ సభ్యుల విశేష బలం ఉంది.

ఈ చిత్ర ప్రధాన తారాగణంలో వివిధ భాషా నటీనటులు నటించారు. ప్రభాస్ ఈ చిత్రంలోని కథానాయకుడు ప్రభాస్ నా ఆత్మీయుడైన సూర్యనారాయణ రాజు కుమారుడు. వాళ్ళ పెద్దనాన్న కృష్ణంరాజు పేరొందిన నటుడూ, నిర్మాత. ఆయన నిర్మించిన చిత్రాల్లో భక్తకన్నప్ప ఎంతటి గొప్ప చిత్రమో ప్రభాస్ నటించిన 'బాహుబలి'



అంతకు పదింతలు మించిన చిత్రమైంది. మొగల్తూరు రాజవంశానికి చెందిన వీరు, రాజ వంశీయులుగా ఉండరు. రాజఠీవి చూపించరు. అందరితో కలివిడిగా ఉంటారు. ప్రభాస్ తండ్రి సూర్యనారాయణ రాజుకు పల్లెటూరి భాషా యాస కట్టూ, నిర్మల మనస్తత్త్వం, ప్రేమ పూర్వక హృదయం అలాగే ఉన్నాయ్. ప్రభాస్‌లో



ఆ అమాయకత్వం, అందర్నీ ప్రేమించే హృదయం – అలాగే ఉందంటారు గానీ, నేను చూడలేదు. కానీ ప్రభాస్ రూపురేఖా విలాసాల్లో సూర్యనారాయణ రాజే కనిపిస్తాడు. ఆ ముక్కూ మోమై ఒడ్డూ పొడుగూ సూర్యనారాయణ రాజులా అచ్చుగుద్దినట్లు కనిపిస్తాయ్. వంద చిత్రాల్లో నటించి నటునిలా ఆయనలోని హావభావాలు స్ఫుటిలమైనట్లు చూచిన నా మిత్రులు చెప్పినప్పుడు – నాకు ప్రభాస్‌ను చూడాలనే అనిపించింది. ప్రభాస్ బాహుబలత్వం బాహుబలంగానే కనిపించిందని ఈ వ్యాసంలో ప్రచురింపబడిన అతని పెర్సనాల్టీ (బాహుబలత్వానైసర్గికమే) చెబుతున్నాయి. మొగల్తూరు రాజుల రాజ దర్పమును గట్టిగా, దృఢంగా చెప్పకలుగు తున్నాను. ఈ బాహుబలుడు ప్రభాస్ పలు చిత్రాల్లో నటించి పలుకాలం పలుమంది హృదయాల్లో నిలవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ●


*Compliments from*

**Sri Krishna Bhat**

**When you come to**
**Holy Pilgrimage Centre Tirupati & Tirumala**

**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



## 109 పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

**63. ఇతితే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా**
**విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు.**

**వ్యాఖ్య :** 'గుహ్యాద్గుహ్యతరమ్'– శ్రీకృష్ణపరమాత్మ గీతాశాస్త్రమంతయు నుపదేశించి తుట్టతుదకు దానిని అతి రహస్యమైన విద్యగా వర్ణించుచున్నారు. ఉపనిషత్సారమగు ఈ మహా జ్ఞానమును సద్గురువులు అతి గోప్యముగా నుంచుకొనిఅధికారులగు సచ్ఛిష్యులకే యుపదేశించుచుందురు. అధికారపురుషుడగుటచే అర్జునునకు శ్రీకృష్ణు డద్దానిని బోధించి తద్ద్వారా లోకమున కంతకును మహోపకార మొనర్చిరి. ఈ జ్ఞానమును రహస్యములలోకెల్ల అతి రహస్యమని చెప్పుట వలన దాని ప్రభావమెట్టిదో మనము ఊహించవచ్చును. ఏలయనిన, సామాన్యముగ విలువగలిగిన వస్తువులనే జనులు రహస్యముగ నుంచుదురు కాబట్టి ఈ మహత్తర జ్ఞానధనము యొక్క విలువను గ్రహించి విజ్ఞులగువారు దానిని సద్వినియోగపఱచుకొని ధన్యులు కావలయును.

'విమృశ్యైతదశేషేణ'– మహనీయులు తాము ధర్మమును బోధించునప్పటికిని దానిని గూర్చి ఆలోచించుటకును, విమర్శించుటకును ఇతరులకు పూర్తిగా అధికారమిచ్చుచుందురు. వారు చెప్పిన బోధను పూర్వాపర విచారణ లేకస్వయముగా దానిని గూర్చి ఆలోచింపక అమాంతముగా గ్రహించుడని ఇతరులకు వారు చెప్పరు. మహాత్ములగు గురువుల యొక్క లక్షణ మిట్లే యుండును. గురువు బోధించినదానిని శిష్యుడు తన సొంత పరిజ్ఞానముతో, నిజ సంస్కారముతో చక్కగ పరిశీలించి విచారణ సలిపి, పూర్వాపరములను విమర్శించి తదుపరి దానిలో తనకు నచ్చినదానిని గ్రహింపవచ్చును. ఇట్టి స్వాతంత్ర్యమును పూర్వము గురువులు తమ శిష్యుల కిచ్చియుండిరి. ఈ పద్ధతికి అనుగుణ్యముగనే గురోర్గురువగు శ్రీకృష్ణ పరమాత్మయు వ్యవహరించిరి. శ్రీకృష్ణుడు అర్జునునకు బోధింపవలసిన దానినంతను బోధించి తదుపరి 'ఓ అర్జునా! నాపై భక్తిచే, విశ్వాసముచే, గురుత్వముచే నేను చెప్పినదానినంతను నీవు కన్నుమూసికొని గ్రహింపవలెనని నేను చెప్పను. మఱియేమనిన, నీవు సొంతముగ దానిని చక్కగా విమర్శింపుము. వివేచన చేయుము. ఆ పిమ్మట నీకు నచ్చినదానిని గ్రహింపుము.' అని వచించి తన యొక్క విశాల భావమును, ఔదార్యమును ప్రకటించిరి. గురువు బోధించిన దానిని శిష్యుడు సొంత ప్రజ్ఞచే సమాలోచన చేయనిచో శిష్యుని బుద్ధి వికసింపదు. ఇదియంతయు ఆలోచించియే భగవానుడు పైవాక్యములను పలికినవారైరి. మఱియు బోధయందు పటుత్వము, యాథార్థము లేనిచో ఇట్టి వాక్యములను ధైర్యముగా ఎవరునూ పలుకజాలరు గనుక గీతాబోధ యొక్క పరమ ప్రమాణత్వము, సత్యత్వము దీనిచే సువ్యక్తమగుచున్నది. 'అశేషేణ' అని చెప్పుటచే ఒకింత విచారణతో ముగించవలదనియు, సంపూర్తిగ, సర్వవిధముల సమస్త ప్రమాణములతో విచారించుమనియు అర్జునునకు తెలిపినట్లైనది.

'యథేచ్ఛసి తథాకురు'– అట్లు విచారణ చేసిన పిదప నీకెట్లుచితమని తోచునో అట్లాచరింపుము' అని భగవానుడు సెలవిచ్చిరి. గురువగు శ్రీకృష్ణుడు కర్తృత్వము తనపై పెట్టుకొనలేదు. నిష్కామ కర్మము యొక్క చక్కని దృష్టాంత మిచట కానబడుచున్నది. పదునెనిమిది అధ్యాయముల బోధను అనర్గళముగా నుపదేశించి తుట్టతుదకు దాని ఫలితమును కోరకయే భగవానుడు విరమించుచున్నారు. అర్జునునిచే తిరిగి యుద్ధమును చేయించుట తన బోధ యొక్క ఒకానొక లక్ష్యమైనప్పటికిని ఆ బోధ యొక్క ఫలమగు అట్టి లక్ష్యమును వాంఛింపకయే శ్రీకృష్ణుడు దానిని ముగించివైచెను. 'నీవు యుద్ధము చేయుము. లేక చేయకనుండుము– దానితో నాకు పనిలేదు. నేను చెప్పవలసిన ధర్మమును నీకు చెప్పివేసితిని. ఆ పిదప నీ యిష్టము (యథేచ్ఛసి తథాకురు') అని భగవానుడు విశాలదృష్టితో పలికిరి. నిష్కామ కర్మ యొక్క మచ్చుతునక యిది.

అట్లు కాక కర్తృత్వము తమపై వేసికొనినచో ఇక గురువులకు శాంతియుండదు. కావున వారెన్నటికిని అట్లు చేయరు. వారి ధర్మమును (Duty) వారు నెరవేర్చుదురు. ఫలమును వాంచింపరు. ఇక శిష్యుడు తన ఉద్ధారమును తాను చూసుకొనవలసి యుండును. గురువు దారి చూపును. తాను సొంతముగా నడవవలెను.

'జ్ఞానమాఖ్యాతమ్'– అని చెప్పినందువలన గీతాశాస్త్రమందు కర్మభక్త్యాద్యనేకములు వచింపబడినను అవి యన్నియు జ్ఞానమం దంతర్భూతములే యని స్పష్టపడుచున్నది. కర్మ, భక్తి, ధ్యానాద్యనేక ధర్మములు బోధించి తుట్టతుదకు వాని నన్నింటిని కలిపి భగవానుడు 'జ్ఞానం' అను ఒక్క పదములో ఇమిడ్చి యిచట చెప్పివైచిరి. కాబట్టి సమస్త మార్గములు తుదకు జ్ఞానమునందే పరిసమాప్తతను బొందుననియు జ్ఞానమే జీవుల చరమ లక్ష్యమనియు, అకర్మభక్త్యాదులు జ్ఞానప్రాప్తికి సహాయభూతములుగ నుండుననియు దీని ద్వారా నిశ్చయించుకొనవచ్చును.

*(తరువాయి వచ్చే సంచికలో)*


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels@yahoo.co.in, Grams :**

Beautiful City - Beautiful Hotel




Forever your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225



**కౌసల్యా సుప్రజరామా! పూర్వా సంధ్యా ప్రవర్తతే-**
**అని ఏనాడా అణ్ణన్ స్తుతించాడోగానీ**
**గిరులు తరులు నదులు నదముల్లో శ్రీవేంకటేశ్వరుని మేలు కొలుపు**
**సుప్రభాత వాతావరణాన్ని ప్రభవింప చేస్తూనే ఉన్నది**

మేలుకొలుపు విననివాడు లేడు, మేలుకొననివాడు లేడు.

ఓ మహాభాగుని గుండెల్లోంచి ఆశువుగా పొంగి పొరలివచ్చిన శారదా ప్రసాదిత అక్షర ప్రవాహ ప్రభావం! ఎన్నో జన్మల తపః ఫలంగా వెలువడిన ప్రణవాంజలి! గుండెలోతుల్లోంచి ఎగసిన నిలువెత్తు జలధార అవరోహణ క్రమంలో గాకుండా ఆరోహణ క్రమంలో ఎగసిన మిసమిసల బుసల ఝరి, సప్త పర్వతగిరుల్లో సంపన్నంగా అలరించిన మహోజ్వలిత భావ భక్త్యాంజలి. రసోజ్జ్వల స్థితిలో భక్తాగ్రేసరుడూ, వాగ్గేయ ప్రతిభావంతుడైన అణ్ణన్ గొంతునించి వెలువడి నారదతుంబురాది పరంపర లోని వాగ్విభవకారుల గళం నుంచీ ప్రతిధ్వనించింది. వాగ్గేయవిభుడైన అణ్ణన్ సామాన్యుడు కాడు. ప్రతివాది భయంకర అణ్ణనుడు. విశిష్టాద్వైతి కాబట్టే అంతటి రసోజ్జ్వల స్థితిలో రసజ్ఞ హృదయంతో రాగరసా సుధాధారా స్వరంతో-భక్తిరక్తి ప్రబోధితంగా చెప్పకలిగాడు.


అణ్ణన్ ఎప్పటివాడు? ఇప్పటివాడా? అరవై దశాబ్దాములకు ముందు వేంకటరమణుని భక్తిభావంతో స్తుతించాడు. ఈ రసోజ్జ్వల స్థితిలోనే ఆయనలోని భక్తిభావం నిలువెత్తున పులకించింది. భక్తిభావం పరవశించింది. పరవళ్ళు త్రొక్కింది. సుప్రభాత స్తోత్రంతోబాటు ప్రపత్తిని, మంగళాశాసనాన్నీ ఒక్క ఊపున ఆశువుగా చెప్పాడు. ప్రాభాతిక ప్రార్ధనలా, సుప్రభాతాన్ని స్తోత్రాన్ని, ప్రపత్తిని, మంగళాశాసనాన్ని మంగళకరంగా చెప్పాడు. అణ్ణన్ గొంతులోంచి వేంకటశ్వరుడే పలికి ఉంటాడేమో అనిపిస్తుంది.

ఇంతకాలం మన గొంతుల్లోంచి పెగలుకొంటూ వచ్చిన ఈ గీతం, తిరుమల గిరుల్లోని వృక్షజాలంతోనూ, జలపాతాల్లోనూ అంతర్లీనమై ఉన్నదంటే అణ్ణన్ అంతరంగంలో సుప్రతిష్టుడైన శ్రీవేంకటేశ్వరుడే పలికించాడు. గిరుల్లో తరుల్లో, వాగుల్లో నిరంతరమూ జాలువారే జలధారల్లో ఈ గీతం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ప్రకృతిని కృతిపర్వంగా పులకరింపచేస్తూనే ఉంటుంది.

అణ్ణన్! నీవు ఎక్కడున్నావోగానీ మా కంఠాల్లో అంతర్లీనంగా ఉన్నావ్. మా మానసాన్ని పండింప చేస్తున్నావు. వకుళామాత వనమంతా తిరుగుతూ ఉంటుంది. ఆర్తితో ఉన్న అన్నమయ్యను ఏడుకొండలూ అధిరోహించేట్టు చేసింది. ఈనాటికినీ నీ భక్తులైన ఆ బాలగోపాలమూ శక్తివంతులై నీ కొండమెట్లను అధిరోహిస్తున్నారు.

ఏడుకొండలవాడా ఎక్కడున్నావయ్యా? ఎన్ని మెట్లెక్కినా అగుపడా వేమయ్యా-అంటూ అలసటను మరిచి ఆర్తితో అధిరోహిస్తున్నారు.

వేంకటరమణా! పాపహరణా! అంటూ అధిరోహిస్తున్నారంటే నీ పట్లగల భక్తి శక్తేనయ్యా! నమోస్తు వేంకటేశాయా! ఈశాయా నమోస్తుతే! ●



# కలకాలమూ జీవిత అడుగుజాడల్లో నిలిచే బి.యన్. రెడ్డి చిత్రం రంగుల రాట్నం

ఇంతేరా జీవితం. తిరిగే రంగుల రాట్నం..

కొన్ని పాటలు ఇలా వినిపించి అలా మాయమవుతుంటాయి. కొన్ని పాటలు మాత్రం కాలాతీతంగా కాలంతోపాటు నడుస్తాయి. పాటల్లోని తాత్వికత ఎప్పటి కప్పుడు ఏదో ఒక కొత్త చూపును ఇస్తూనే ఉంటుంది.

బి.యన్. రెడ్డి దర్శకత్వంలో 1966లో వచ్చిన 'రంగులరాట్నం' చిత్రం జాతీయ అవార్డు గెలుచుకుంది. ఈ సినిమాలో శ్రీరామవెంకట భుజంగరాయశర్మ రాసిన 'కలిమి నిలవదు లేమి మిగలదు' పాట. సినిమాలో ఇది నేపథ్య గీతంగా వస్తుంది.

భారతదేశానికి పట్టుకొమ్మలైన పల్లె సీమలు, సిరిసంపదలు, పచ్చిక బయళ్ళతో కళకళలాడిన పల్లెలు. ప్రజలు ఒళ్ళు వంచి కష్టపడి ఉన్న దానితో సంతృప్తికరంగా జీవించిన కాలం '...ఈ పరిస్థితి మారిపోయి కష్టపడేవారు ఒక్కరై, ఖర్చు చేసేవారు పదిమందై, వసతులు తక్కువై, కష్టం ఎక్కువై, వ్యవసాయంపై ఆసక్తి తగ్గి ఆస్తికి మించిన అప్పులు పెరిగాయి. సరిగ్గా ఇలాంటి కాలంలో.. బాగా బతికి పల్లెనుంచి పట్నానికి వెళ్లిన ఒక కటుంబ కథ ఈ చిత్రం.

ఈ పాట సినిమా కథలో అంతర్లీనమైనట్లు కనిపించినా... లోకరీతిని స్పష్టంగా అక్షరాల్లో చెబుతుంది. బాగా బతికిన ఒక కుటుంబం. అతిథ్యానికి మారుపేరుగా నిలిచిన కుటుంబం అప్పులపాలవుతుంది. ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోతాయి.

'ఈ లోకంలో ఏదీ శాశ్వతం?' అనే ప్రశ్న ఈ పాట పల్లవిలో ఇలా ప్రతి ధ్వనిస్తుంది...

**కలిమి నిలవదు లేమి మిగలదు**
**కలకాలం ఒక రీతి గడవదు**
**నవ్విన కళ్లే చెమ్మగిల్లవా?**
**ఇంతేరా ఈ జీవితం**
**తిరిగే రంగుల రాట్నం'**

దారులు అనేకంగా కనిపిస్తాయి. అయితే వాటి గమ్యం ఒకటే. పేదవాళ్ళుగా, ధనవంతులుగా మనుషులు రకరాలుగా కనిపిస్తారు. అయినా అందరొకటే. పేదవాళ్ళు అయినంత మాత్రాన వారు నరాల్లో నెత్తురు.. డబ్బు బాగా ఉంది కాబట్టి... ధనవంతుల నరాల్లో అమృతం ప్రవహించదు. గమ్యం చేరడానికి పేదవాడు తన రెండు కాళ్లను నమ్ముకున్నా, ధనవంతుడు ఖరీదైన కారుని నమ్ముకున్నా... చనిపోయాక ఇద్దరూ వెళ్లేది పాడె పైనే. ఈ సత్యం ఈ చరణాల్లో కనిపిస్తుంది.

**'ఏనుగుపైన నవాబు, పల్లకిలోని షరాబు**
**గుర్రం మీద జనాబు, గాడిదపైన గరీబు**
**నడిచే దారుల గమ్యమొకటే**
**నడిపేవానికి అందరొకటే'**

ఇద్దరు అన్నదమ్ములు సూర్యం, వాసు.

చిన్నోడు వాసు (చంద్రమోహన్) త్యాగం చేసి కష్టపడి పెద్దోడు సూర్యం (రామమోహన్)ని చదివిస్తాడు. పెద్దోడు లాయర్ అవుతాడు. ఒక పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. కొంతకాలానికి తాను నడిచొచ్చిన దారిని మరచిపోతాడు. డబ్బున్న పెళ్లాం ముందు... పేద తల్లి, పేద తమ్ముడు, పేద చెల్లి... మరింత పేదగా కనిపిస్తారు.

ఇక ఆయన శ్రీమతి గురించి అయితే చెప్పక్కర్లేదు. అత్త, మరుదులను ఆమె చీదరించుకుంటుంది. వాళ్లను దూరంగా పెట్టడమే నాగరికం అనుకుంటుంది.

అందుకే తమ్ముడు ఒక సందర్భంలో అన్నను ఉద్దేశించి ఇలా అంటాడు.

'సీతమ్మ కొడుకు కాదు... వనజ మొగుడు'

ఈ పరిస్థితి చరణాల్లో ఇలా వ్యక్తం అవుతుంది.

**'త్యాగం ఒకరిది, ఫలితం ఒకరిది**
**అమ్మ ప్రాణమా ఇద్దరిది, ఎదలు, బాధలు, కష్టగాథలు... చివరకు కంచికి వెళ్లే కథలే'**

ఒకరి బాధ.. ఇంకొకరి బాధ కాకపోవచ్చు. ఆ బాధ అవతలి వ్యక్తికి సంతోషం కూడా కలిగించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకునే కవి ఇలా అంటారు..

**'ఇరుగింటిలోన ఖేదం**
**పొరుగింటిలోన ప్రమోదం'**

ఎవరికి ఏదో అయిందని కాలం ఒక దగ్గర ఆగదు. తన కర్తవ్యాన్ని నిర్వర్తించ కుండా దిగులుగా ఒక దగ్గర కూర్చోదు. ఈ వాస్తవం..

**'ఎవరు కులికినా ఎవరు కుమిలినా**
**ఆగదు కాలం ఆగదు**
**జీవనవాహిని ఆగదు'** ఈ పాట విన్నప్పుడల్లా Life doesn't listen to your logic. It goes on its own way undisturbed అనే ప్రసిద్ధ వాక్యం గుర్తుకొస్తుంది. ●




# యువతకు మార్గదర్శనం చేసిన స్వామి
# వివేకానంద

శక్తి అంతా మీలోనే ఉంది. మీరు ఏమైనా చెయ్యగలరు. ఏదైనాసాధించగలరు. నమ్మండి. బలహీనులమని మీరు భావించకండి. ధీరులై లేచి నిలబడి, మీలోని శౌర్య దివ్యత్వాన్ని ప్రకటించండి. మీరే మీ భవిష్యత్తుకు సృష్టికర్తలు.

లేవండి. కార్యభారం వహించండి. ఎంతకాలం ఈ మాంద్యం? ఈ ప్రపంచంలోకి వచ్చి పడ్డారు. కాబట్టి ఏదో గుర్తు విడిచి వెళ్ళండి. లేకుంటే మీకూ శిలా వృక్షాలకు భేదం ఏమిటి? అవి పుట్టిపెరిగి నశిస్తున్నాయి.

ఈలోకంలో పిరికివారికి స్థానం లేదు. పారిపోబోకు జయిస్తామా, ఓటమి చవి చూస్తామా అని ఆలోచింపకు. బలమే జీవనం. బలహీనతయే మరణం. బలం సంక్షేమాన్ని, శాశ్వతమైన జీవితాన్ని అమరత్వాన్ని ఇస్తుంది. బలహీనత అంతులేని శ్రమను, దుఃఖాన్ని కలిగిస్తుంది. బలహీనతయే మరణం అని నాడు యువతని వివేకానంద స్వామి చైతన్యపరిచారు. నేటికీ వారి చైతన్య పూరిత బోధనలు యువతకు స్ఫూర్తిని ఇస్తున్నాయి. అందుకే 'ఆయన నేడు జీవించి ఉన్నట్లయితే నేనాయన పాదాక్రాంతున్నై ఉండేవాడిని నేనతిశయమేమి చెప్ప కున్నట్లయితే ఆధునిక భారతదేశం ఆయన సృష్టే' అంటూ బ్రిటిష్ వారిపై గళం ఎత్తి చైతన్యపరచిన సుభాష్ చంద్రబోస్ వివేకానందుడికి నీరాజనాలర్పించారు. బహుముఖ ప్రజ్ఞాశాలియైన వివేకానందుడు ఎంతటి మేధాపరుడో అంతటి తార్కికుడు. ఎంతటి తార్కికుడో అంతటి తాత్త్వికుడు. ఎంతటి తాత్త్వికుడో అంతటి చరిత్ర కారుడు. ఎంతటి చరిత్రకారుడో అంతటి సద్విమర్శ కుడు. ఒక వాక్యంలో చెప్పాలంటే వాస్తవవాది. సర్వమత వాది. సత్యవాది. అందుకే వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తికావాలని, యువభారతీయులతో నవ భారతాన్ని నిర్మించాలని వివేకానంద జయంతిని జాతీయ యువజనోత్సవ దినంగా మనం పాటిస్తున్నాం. ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరంలో వివేకా పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదర్శవంతమైన విద్యార్థిగా రూపొందడానికి వివేకానందుడు బోధించినవి 'తెలుగువిద్యార్థి' సంచికలో ప్రచురించారు.

## సంక్షిప్త జీవిత చరిత్ర

**జననం :** 1863 జనవరి 12 వ తేదీ సోమవారం
**తల్లిదండ్రులు :** భువనేశ్వరీ దేవి, విశ్వనాధదత్త
**స్థలం :** కలకత్తా నగరం
**మొదటిపేరు :** నరేంద్రనాధ దత్త
**చదువు :** బిఏ
**శ్రీరామకృష్ణతో భేటి :** 1882వ సం॥ జనవరి 8వ తేదీ (ఆదివారం)
**1886 ఆగస్టు 16 :** శ్రీరామకృష్ణ పరమహంస మహాసమాధి
**1891 :** భారతయాత్ర - ప్రసంగాలు
**1892 :** మద్రాసు, హైదరాబాద్ నగరాల్లో పర్యటన
**1893 :** ఖేత్రీ మహారాజు కోరికమేరకు 'వివేకానంద'గా పేరు మార్పు, అప్పటివరకు స్వామీజీ, నరేంద్రయని పిలిచేవారు. ఖేత్రీరాజు సూచనమేరకు స్వామివివేకానందగా మార్పు, 1893మే 31న బొంబాయినుండి 'పెనిన్సులర్' ఓడలో అమెరికాకు ప్రయాణం
**1893 సెప్టెంబరు 11 :** చికాగో విశ్వమత మహాసభలో ప్రసంగం. న్యూయార్క్ హెరాల్డ్, బోస్టన్ ఈవెనింగ్ ట్రాన్స్‌పోర్టు, న్యూయార్క్ క్రిటిక్ మొ॥లైన ఆంగ్ల పత్రికలు వివేకానంద ప్రసంగంపై ప్రశంసలు
**విదేశీ శిష్యులు :** మిసెస్ ఓల్బుల్, డా॥ ఆలన్డే, వాల్డో, రైటు మిస్ మార్గరెట్ నోబెల్ అనే అనేక విదేశీయులు, మిస్ మార్గరెట్ నోబెల్ లండన్ వాసి, భారతదేశం వచ్చి 'నివేదిత'గా మారింది.
**1896 :** ఇంగ్లండ్ పర్యటన 1897 కొలంబో పర్యటన
**1907 మే 1 :** శ్రీరామకృష్ణ సేవా మిషన్ స్థాపన, గంగాతీరంలోని బేలూరులో శ్రీరామకృష్ణ మఠ 1898 డిసెంబరు 9న ప్రారంభం అమెరికన్ వనిత /నోబుల్' రామకృష్ణా పూజా మందిరాన్ని నిర్మించుటకు ధన సహాయం
**1897-1899 :** ఉత్తర భారత పర్యటన- ప్రసంగాలు
**1900 జూలై :** పారిస్‌లో 'మత చారిత్రాన్వేషణ పరిషత్' సమావేశంలో ప్రసంగం.
**1902 జూలై 4 :** భౌతికంగా తనువు చాలించి మహాసమాధి చెందుట. వారం రోజుల ముందే తన మరణ తేదీని టిక్ పెట్టడం విశేషం. శుక్రవారం సమయం రాత్రి 9 గం॥లు అప్పుడు ఆయన వయస్సు 39 సం॥రాల 5 నెలల 24 రోజులు.

**ఆదర్శవంతమైన విద్యార్థిగా రూపొందడానికి ప్రణాళిక:**

**గౌరవం : మీ తల్లిదండ్రుల్ని ఉపాధ్యాయుల్ని పెద్దల్ని గౌరవించండి.**

**ప్రేమ : మీ దేశాన్ని మీ సంస్కృతిని, మీ పూర్వీకుల్ని ప్రేమించండి.**

**సేవ : పేదలకు, నిరక్షరాస్యులకు, రోగులకు సేవ చెయ్యండి**

**స్వయం- క్రమశిక్షణ : మీ శరీరాన్ని ఇంద్రియాల్ని మనస్సును అదుపులో ఉంచండి.**

**స్వయం- నియంత్రణ : మీ మాటల్ని, ఆలోచనల్ని పనుల్ని స్వాధీనంలో ఉంచుకోండి.**

**కఠోర పరిశ్రమ : కష్టపడి పనిచేసి, జ్ఞానాన్ని, ప్రావీణ్యాన్ని వివేకాన్ని సముపార్జించండి.**

**బలం : శారీరకంగా, మానసికంగా, నైతికంగా, బుద్ధిపరంగా, ఆధ్యాత్మికంగా బలంగా ఉండండి.**

**అలవాట్లు : ప్రార్థన, ధ్యానం, బలన్నిచ్చి చైతన్యపరిచే సాహిత్యపఠనం- అలవాట్లుగా చేసుకోండి.** ●